CHALO DESH BANAYE

buzz COMMUNICATIONS

**Andhra Jyothi**
Hyderabad
**14th October'18**





బ్యాక్‌హో లోడర్ షిన్‌రయ్‌ను విడుదల చేస్తున్న సందీప్ సింగ్, కంపెనీ ప్రతినిధులు

# ఈ ఏడాది రూ.4,500 కోట్ల టర్నోవర్

- టాటా హిటాచీ ఎండీ సందీప్ సింగ్
- మార్కెట్లోకి షిన్‌రయ్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.4,500 కోట్ల టర్నోవర్‌ను సాధించాలని టాటా హిటాచీ లక్ష్యంగా పెట్టుకుంది. శనివారం నాడిక్కడ తెలుగు రాష్ట్రాల మార్కెట్లోకి సరికొత్త బ్లాక్‌హో లోడర్.. టాటా హిటాచీ షిన్‌రయ్‌ను విడుదల చేసిన సందర్భంగా కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ సందీప్ సింగ్ మాట్లాడుతూ.. గత ఆర్థిక సంవత్సరంలో టర్నోవర్ రూ.3,800 కోట్లుగా ఉందని, ఎక్సవేటర్లు, వీల్ లోడర్లు అమ్మకాలు ఆశించిన స్థాయిలో ఉండటంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ,4,500 కోట్ల టర్నోవర్‌ను సాధించవచ్చని భావిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం ఎక్సవేటర్లు, బ్యాక్‌హో లోడర్ల మార్కెట్ ఏటా 15-20 శాతం వృద్ధిని సాధిస్తుండగా టాటా హిటాచీ మాత్రం 25 శాతం వృద్ధిని నమోదు చేస్తోందని సింగ్ తెలిపారు. ఎక్సవేటర్ల మార్కెట్లో టాటా హిటాచీ.. మార్కెట్ లీడర్‌గా ఉందని తాజాగా బ్యాక్‌హో లోడర్ విభాగంలో గట్టి పోటీని చేజిక్కించుకునే లక్ష్యంతో సరికొత్త టెక్నాలజీ, ఫుల్లీ మెకానికల్ డ్రైవ్ ట్రెయిన్, స్పెషల్ వారంటీతో షిన్‌రయ్‌ను తీసుకువచ్చినట్లు సింగ్ చెప్పారు. దీని ధర రూ.27 లక్షలని ఆయన చెప్పారు. 2011-14 కాలంలో నిర్మాణ రంగం సహా మౌలిక సదుపాయాల కల్పన రంగాలు పూర్తిగా కునారిల్లటంతో అమ్మకాలు గణనీయంగా పడిపోయాయని ఆయన పేర్కొన్నారు. 2015 నుంచి పరిస్థితి మళ్లీ గాడిలో పడిందని, ప్రస్తుతం ఏటా 15 శాతం వృద్ధి చెందుతూ వస్తోందన్నారు. దీంతో బ్యాక్‌హో లోడర్‌ను మళ్లీ మార్కెట్లోకి తీసుకువచ్చినట్లు ఆయన చెప్పారు. మౌలిక సదుపాయాల కల్పన కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న ప్రాజెక్టులు శరవేగంగా సాగుతుండటం కలిసివస్తోందన్నారు.